# వాన కురిస్తే



కేతు విశ్వనాథరెడ్డి

వానకురిస్తే, ఒక్కవాన అదునుకు కురిస్తే—ఆశనిండిన కళ్ళతో, ఆకాశంలో కదులుతున్న మబ్బుల్ని చూస్తూ అనుకున్నాడు పాపయ్య. వానకురిస్తే, మిరపకు పులక అవసరం ఉండదు. సెనక్కాయ విత్తవచ్చు — సేద్యాలయినాయి, నిమ్మచెట్లకు నీళ్ళపారకం బాధ తప్పుతుంది తొమ్మిదిమట్లు తెగినా ఒక అరెకరం కూడా పారకానికి రాని నీళ్ళున్న బావిని చూస్తూ, గాలికి గిలగిల లాడుతున్న మిరప నారుమళ్ళని చూస్తూ, భవిష్యత్తు చెప్పని నిమ్మచెట్లను చూస్తూ పాపయ్య ఆశగా అనుకొన్నాడు: వానకురిస్తే.

అవునా, ఏడైనా వానలు అదునుకు బాగాపడితే, ఎకరం మిరపచెట్లు దండిగా కాస్తే ధరలు పలికితే, మూడెకరాల్లోని పైసెనక్కాయ బాగా పండితే, తోటలోని పైపైరువల్ల నాలుగైదు వేలు చేతి కొస్తుంది. ఈసారి చెటను కాపుకు వదిలితే, వానలువచ్చి బావిలో నీళ్ళెక్కితే, నిమ్మచెట్లమీద తొలికాపుకే హీనంగా రెండువేలు చేతికి రాల్తుంది. వెలిపైరంతా ఖర్చులకుపోనీ. ఏడెకరాల్లో జొన్న, పదహారెకరాల్లో తీగసెనక్కాయ, పత్తి. ఈఏడు నగానికి పైగా బాకీలు తీరతాయి. తప్పక తీరతాయి. బాకీలకన్నా దరిద్రమూ లేదు, నరకమూ లేదు, బాకీలున్న ఏ కుటుంబమూ ఈ రోజుల్లో ముందుకు రాదు. బాకీలున్న మనిషి మనిషి కాదు. తానేం మనిషి? తనకూ, తన కుటుంబానికీ ఒకప్పుడున్న గౌరవం ఈనాడుందా? చుట్టుపట్ల పల్లెల్లో, బంధువుల్లో ఒకప్పుడున్న మర్యాద ఇప్పుడుందా? ఈనాడా గౌరవం మర్యాదా ఎక్కడున్నాయి? వాళ్ళందరూ నీదగ్గర డబ్బులేదు కాబట్టి, నీకాస్తి తరిగిపోయింది కాబట్టి, నీకు బాకీలున్నాయి కాబట్టి నిన్ను గౌరవించడంలేదు అని ముఖంమీద అనరు. కానీ వెనక అనేక రకాల మాటలంటారు, అవమానిస్తారు, హింసిస్తారు. అందుకే తాను డబ్బు సంపాదించాలనుకొన్నాడు. ఆశకొద్దీ అప్పు చేసి బావి తవ్వించాడు. నమ్మకం కొద్దీ నిమ్మచెట్లు వేసినాడు. కానీ ఆశ చెడ్డది. ఆశ అన్యాయం చేస్తోంది. నమ్మకం చెడ్డది. నమ్మకం ముంచుతోంది. వానల్లేవు. అన్ని బావుల్లో మాదిరే ఈ బావిలోనూ నీళ్ళు లోతుకు, ఇంకా లోతుకు పోతున్నాయి. ఎక్కడికి పోతున్నాయో? నిమ్మచెట్లే కాస్తే చేసిన అప్పులు ఒక లెఖ్ఖ కాదు. తన ఆశా, నమ్మకమూ నెరవేరే విషయం ఏమో కానీ 'అప్పుల దయ్యం తన్ను పట్టుకొంది. తన వంశంలో ఏదో పద్ధతిలో, ఏదో కారణానికి, ఏదో దశలో అప్పులు 'చేయందెవరు? అప్పు చేయక తప్పేదేముంది? మెట్టనమ్ముకొన్న వాళ్ళు ఎవళ్ళూ బాగుపడరు. ఎప్పుడూ బాగుపడరు. వానలు అదును వస్తే బాగుపడతారు. పాపయ్య బాధగా ఆలోచిస్తున్నాడు.

'నిమ్మ చెట్లేసి ఎన్నాళ్ళయింది?' ఆ దోవన పక్కూరికి పోతున్న ఒకరెవరో అడిగారు. ఆ ప్రశ్నతో పాపయ్య లోకంలో పడినాడు.

'ఆరు దేళ్ళయింది.'

కాపుకు విడిచినారా? భూమి బ్రహ్మాండమైన భూమి. చెటకు బాగా లాయికీ

అయితే. ఇంతకూ చెప్పనా? చూస్తే నీటి ఊరకం తక్కువైనట్లుందే. ఏం? బావిలో నీళ్ళు తక్కువ వస్తున్నాయా?' మళ్ళీ ప్రశ్నించినాడు.

పెద్దకు భూమి లాయిక్ అయిందన్న దానికి ఎంతో ఉత్సాహంగా తన పథకాలను అన్నీ చెప్పాలనుకొన్న పాపయ్య నీళ్ళ సంగతి వచ్చే వేళకు నీళ్ళుగారిపోయి ఆ అరి ముక్తసరిగా సమాధానించినాడు. దారిన పోతూన్న వాళ్ళంతా బావిదగ్గరకు వచ్చి నిలబడినారు. ఇంతాకా ప్రశ్నించిన పెద్దమనిషే తన ధోరణిలో చెప్పుకొని పోయినాడు: 'ఊహూ లాభం లేదు. ఈ వానలు సరిగ్గా

# వాన కురుస్తే

కురవని కాలంలో నిమ్మచెట్లు పెట్టుకోవడం దండగ. ఒట్టి బుద్ధితక్కువ. మా ఊళ్ళో ఒకప్పుడందరూ చీనిచెట్లమీద విరగబడినవాళ్ళే, నీళ్ళు చాలక చెట్లు కొట్టేసుకుంటున్నారు. ఒక్క బావికే పరవై వేలు ఖర్చుపెట్టిన వాళ్ళున్నారు. ఏం లాభం. నీళ్ళుంటేగా?' పాపయ్యకు అతనితో మాటల్లో దిగడం ఇష్టంలేదు. వాళ్లకు దూరంగా తోటలోకి నడిచినాడు. ఆ పెద్దమనిషి పక్కన్నవాళ్ళతో తోటల్ని గురించీ, బావుల్ని గురించీ ఇంకా మాట్లాడుతూనే కదలిపోయినాడు. పీడ వదిలింది. అవి పాపయ్యకు ఇష్టంలేని మాటలు. మనసుకు కష్టం కలిగించే మాటలు. వాణ్ణి చంపాలన్నంతకోపం వచ్చింది. లేకపోతే, లేకపోతే వాడేం మొనగాడా? నీళ్ళెక్కడబడేదీ తెలిసిన శాస్త్రగాడా? తనకన్నీ తెలీదనుకున్నాడా? తానిదంతా ఆలోచించలేదనుకున్నాడా? అదే పనిగా స్వామివార్ని పిలిపించి లగ్నంపెట్టి చేలో ఇటువైపు ఈ గున్నమావి తవ్విస్తే, ఆ వెధవ లాభం లేదంటాడా? తన బావి సంగతి వాడికేం తెలుసు? పాపయ్యకు చిరాకూ, కోపం కలిగినాయి. ఒక చోట పడిపోయిన గోడమీద కంపను తొలగించుకొంటూ తోటలోకి ఆ సమయంలో దొంగగా రావాలనుకుంటున్న దున్నపోతుమీద ఒక లంకొద్దీ రాయి విసిరి కసి తీర్చుకొన్నాడు.

వాడు చెప్పింది నిజమేనేమో! అయినా తొమ్మిది మట్లు దిగితే నీళ్ళు సరిగ్గా వత్తేదంటే ఇంకెక్కడ పడతాయి. స్వామివారితో ఈ విషయమే అంటే ఆయన్నారు: నవ్వుకుంటా పడతాయి. దేవికూడా అదే చెప్పింది. పైగా నేను లగ్నం పెట్టిన వేళావిశేషం అట్లాంటిది. తూర్పు దిక్కున ఆ చిన్న వూట వుందే అటువైపు బోరింగు వేయించు. బుగ్గ పుట్టాలి. నీళ్ళు లోపల్నుంచీ రాదన్కపోతే, జల దొరక్కపోతే నన్నడుగు. పదాప్పరు ఇంజన్లు రెండు వాడించి బొంగులో కొట్టినా తరగవు నాడు. పిరారెడ్డి బావిలో నేను నీళ్ళు పడతాయని చెప్పితే పలేదా? వాక్కు తప్పదు పాపయ్యా. నిజమేనేమో. లేకపోతే నా ఖర్మమో. బోరింగు వేయించాలి. లోపల నట్లున్నదో, బండవుందో. స్వామివారి వాక్కుబలం. బోరింగు వేయించాలి. కనీసం నలభై యాభై అడుగులు దించాలి. దానికి డబ్బు. డబ్బు ఎక్కణ్ణుంచి తేవడం? పాతప్పులే తీర్చడానికి భయంగా వుందే. కొత్తప్పుల్ని తేవడమెట్లా? తీర్చడమెట్లా? తేవడం, తీర్చడం, తేవడం బతుకంతేనా?

వానలు దండిగాపడితే ఈ బాధలుండవు. ఈ భయాలుండవు. వానలు కురిస్తే బావికి నీళ్ళెక్కుతాయి; బావిలో నీళ్ళెక్కితే నిమ్మచెట్లు ఒక్కకాపుకు విదిలించి కొడతాయి; పైర్లు బాగా పండతాయి. అప్పుడంటప్పుడు


## నిమిషాలలో మాయమయిన జలుబు!



## అమృతాంజనం

ప్రభావంవల్లనే!




జలుబులు, తలనొప్పి, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.
నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్.

A M 5980

మొగవానికి ఒక వరహాల్దుకేం అప్పు లెక్కా వ్రతమా ? వడ్డీతోనహా నీతికీ నిజాయితీకి కట్టుబడి బాకీల్నితీర్చే గుణం తమ వంశ రక్తంలోనే వ్రం పాపయ్య వంశ గక్కం గర్వంతో కులికింది. తన అబ్బ అణా పైసల్తో అప్పు తీర్చాడు — అప్పు అమ్మి తీరిస్తేనేంగాక! తన తండ్రి చచ్చిపోతూ ఋణం ఉంచుకోకూడదు— అందులోనూ బంధువుల దగ్గర అంటే రాజు కమాషికి వచ్చిన మొనట్లో పదేకరాలు అమ్మి వడ్డీతోనహా ఋణం తీర్చాడు. ఇంత నిక్కచ్చిగా బాకీలు తీర్చేవాళ్ళు ఈ

ప్రతి చోటా అందాల సినిమా తారలు శుద్ధమైన సౌమ్యమైన లక్స్ గురించి ఏమంటున్నారో విన్నారా ?




మీరు కూడా ఎవరో ఒకరికి దివ్య తార యేగా-
మీ లావణ్య పోషణను లక్సే చేయ నివ్వండి!


లింటాస్-ఎల్ఎస్. 381-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి





35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటి బస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544




రోజుల్లో లేరు. అదే మరొకళ్లయితే! ఆస్తులు వివళ్లో ఒకళ్ళ పేరబెట్టుకొని సొమ్ము వెనకేసుకొని దొంగ బాండల్ని పుట్టించి 'అయిపీ' పెట్టి సంపాదించుకుండేవాళ్ళు. నీతికీ అభిమానానికీ కట్టుబడకుండా డబ్బు సంపాదన ఎందుకు? డబ్బు లేకపోతే ఏంగాక ఆస్తి తగ్గిపోతేనేంగాక తన కుటుంబానికి పరువుంది; ప్రతిష్ఠవుంది. పరువు ప్రతిష్ఠ లేనివాళ్ల దగ్గర ఎంత డబ్బుంటేనేం! అంగడి రామిరెడ్డికి కావల్సినంత డబ్బుంది. దొంగసారాయమ్మి, దొంగ నల్పేటమ్మి, నానా దొంగ గడ్డి తిని మిగిల్చిన డబ్బుంది. ముచ్చొడ్డీలకిచ్చి సంపాదించిన డబ్బుంది. కొంపలు కూల్చిన డబ్బుంది. ఈ రోజుల్లో ఎంత నీతిని విడిస్తే, ఎంత సిగ్గును విడిస్తే, ఎంత ధర్మాన్ని మోసగిస్తే అంత డబ్బు సంపాదించవచ్చు. రామిరెడ్డి — అతని డబ్బూ, అతని సంపాదనా స్మృతిలో మెదిలేసరికి పాపయ్య మనస్సు అసహ్యంతో నిండిపోయింది. వాడిదగ్గర వెయ్యిరూపాయలు వీల్లేక, ఇబ్బందులకు తట్టుకోలేక వడ్డీకి తెచ్చినాడు. ముచ్చొడ్డీకి నూటికి అయిదురూపాయలకు. ఎవరికీ తెలీకుండా — కట్టుకడపటకు కడుపున పుట్టిన కొడుక్కూ, పెద్దకొడుక్కూ తెలీకుండా తెచ్చినాడు. అప్పులు చెయ్యకుండా బ్రతకడం అసాధ్యమైపోతోంది. ఏవో ఖర్చులు తగులుతున్నాయి. పెళ్ళిళ్ల ఖర్చులు, ఇంటిఖర్చులు, చదువుల ఖర్చులు, రోగాల ఖర్చులు. వానలేక ఖర్చులు — ఖర్చులు, బాకీలు. కానీ ఇట్లాంటి బాకీలు. రామిరెడ్డి దగ్గర తెచ్చినట్లాంటి బాకీలు పగవాడు కూడా చేయకూడదు. వాడు ప్రతినెలా వడ్డీ తీసుకొంటూనే వాయిదామాత్రం సంవత్సరం పెట్టినాడు. ఇంక మూన్నెల్లు — మూన్నెలకు వాయిదా ముగుస్తుంది. వానకురుస్తే మిరపకాయలు తొలికోత తెగేసరికి వాడి డబ్బు వాడిమొకాన కొట్టాలి. లేకపోతే వాడు గుంటనక్క. ఇట్లాంటి వాళ్ల దగ్గర అప్పులు చేయకూడదు. పాపయ్యలో ధైర్యం ఆవరించింది.

ఆకాశంలో చెడుగుడు ఆడుతున్న మబ్బులు, విడిపోతున్న మబ్బులు, కలుస్తున్న మబ్బులు. గాలి. సావకాశం పట్టి పట్టు విసిరేగాలి. ఉరుము ఉరుము అర్జునా అర్జునా, మెరుపు, మెరుపు కళ్ళను చెదరగొడుతున్న మెరుపు. చినుకులు చినుకుల చిటపట. పాపయ్య హృదయం ఆనందంతో పులకించింది. చినుకులు, పెద్ద చినుకులే. తప్పకుండా ఈ వాళ పెద్ద వానే పడుతుంది. మిరపచెట్లకు పులక, సెనక్కాయ విత్తనం, బావిలో నీళ్లు, నిమ్మచెట్ల పాదుల్నిండా నీళ్ళు. ఈ కార్తెలోనే పెద్ద వానలు పడతాయని పంచాంగంలో ఉంది. ఈ కార్తె నిన్న మొదలైంది. పంచాంగం తప్పదు. వాన కురవడం తప్పదు.

గబగబా నెత్తిమీద వల్లెవేసుకొని పాపయ్య ఇంటిముఖం పట్టినాడు. చిక్కనవుతున్న గాలివిసురు. ముసురుకొస్తున్న చీకటి. విసిరికొడుతున్న గాలి. ముఖంమీద చురుక్కుమనే చినుకులు. అంతంత మాత్రం చూపులున్న పాపయ్య, తన శరీర యజ్ఞఫలాన్ని పితృఋణ గృహబంధు దేవతలకు అర్పించిన పాపయ్య, తొందరపాటులో ఒక చేనిగట్టు తగిలి కిందపడినాడు. పాపయ్య దీనంగా మూలిగి, మోచేతులతో మోకాలి చిప్పల్ని ఒగడన్ని మెల్లగా లేచినాడు. గుండె దడ మొదలైంది. మళ్ళీ వస్తుందా? గుండె పోటేమైనా మళ్ళీ వస్తుందా? వాన కురిస్తే చాలు. మళ్ళీ రానీ, తాను చస్తేనేం, బాకీలు తీరకుండా చావకూడదు. సంసారాన్ని తలెత్తుకొనేట్టు చేసి మరీ చావాలి. ఛీ పాడు ఆలోచన. వానమీద ఈ గాలికెందుకు కసి? కానీ వానవస్తుంది. వస్తోంది. పాపయ్యకు అవ్యక్తమైన భయమూ, ఆనందమూ కలిగినాయి. ఆలోచనలతోనే ఊరు చేరుకొని నిట్టూర్చినాడు. పంచాయితీ ఆఫీసులో రేడియో వినాలి. ఈ దినం వాన కురుస్తుందని పెద్ద గాలీవానా వస్తాయని రేడియోవాళ్ళు తప్పక చెప్తారు. పాపయ్య పంచాయితీ ఆఫీసు ప్రవేశించినాడు. అక్కడ రాజకీయాలు ఒకళ్ళ కొంపల్ని ఒకళ్ళు తీసుకొనే రాజకీయాలు. మంచివీ, చెడ్డవీ అన్నిరకాలవీ రాజకీయాలు.

'ఏం మామా తోటకామ్ముంచేనా?' సుందరరెడ్డి అడిగినాడు.

'ఆఁ ఈవాళ పెద్ద వానేరావచ్చు వార్తల్లో ఏం చెప్పినారూ?' పాపయ్య ధావ

కోసం కలువరిస్తూ పాపయ్య చూసి వాడు. నలుగురు వాన రావచ్చునంటే అగ్నివృష్టి వస్తుందని వాళ్ళంటారు.

'ఆ ఆ రాయలసీమలో భారీవర్షం పడే సూచనలున్నాయట! రేడియో వాళ్ళ మాట ఈ వాళ నిజమయ్యేట్టుంది.' ఒక యువకు డన్నాడు.

'రేడియోలో చెప్పారా? అయితే ఇక తప్పకుండా వస్తుంది. మోడం కూడా దడిగా వుం' అంటూ, -సక్తిని ప్రక టించాడు పాపయ్య.

'పాపయ్యన్నా! రేడియోలో చెప్పినట్టు



వానొస్తే దేవతెందుకయ్యా? ఈ పాటికి మనమిద్దా వుండేవాళ్ళం గా చెప్పు' కరణం అందుకొన్నాడు. కరణానికే దొబ్బులాగలూ మనమంటాడు. మధ్యలో తనకేమైంది. వచ్చేవాళ్ళు తనలాంటి వాళ్ళు కానీ. నక్కలా ఐతుకుతున్నాడు. పాపయ్య లోలోన ఉడుకుతున్నాడు.

'కలికాలం. బ్రహ్మంగారు చెప్పినట్టు ఇప్పుడు రాజ్యం ఏలుతున్న దెవరు?' కరణం మళ్ళీ ప్రారంభించినారు.

'ఇప్పుడీ తతాంగం ఏంగానీ ... పది రోజులూ భజన్లూ, పానక పందేరం

# వానకురుస్తే

ఏర్పాటుచేస్తే బాగుండదా? పాపయ్యమామ భాగోతం చదువుతాడు ఏమంటావు మామా?' సుందరరెడ్డి అడిగినాడు.

పాపయ్య సమాధానం చెప్పకముందే కరణం ఉత్సాహంగా అన్నాడు: 'అసలదే మంది? పాపయ్యన్న ఎప్పుడైతే ఏది కాదన్నాడూ? ఊళ్ళో అందరికిప్పుడే మొదలు పెడ్దాం.'

'ఈ చెక్క భజన్లు చేయడం కంటే కాస్త మంచిపని చెయ్యకూడదూ? ఉపయోగపడేది చేసిన భజన్లు చాలవా? వానా వానా, బావుల్లో నీళ్ళు అని ఏడుస్తుంటాం కదా? ఏం పెద్ద బ్రహ్మాండం. ఇతర దేశాల్లో ఇన్నూరు మున్నూరడుగుల లోతునుంచీ నీళ్ళు బయటికి తెస్తున్నారు. మనం ఏడెనిమిది మట్లకే ఏడుస్తాం. తాలూకా పని రిగ్గులు దించమను. అగ్గువగా బావులు తవ్వించమను. భూమిలో నీళ్ళు లేకేం. పోనీ మన చెరువును మర్యాదగా కట్టించివుంటే కనీసం బావుల్లోనైనా నీళ్ళుండక పొయ్యేవా? అయిదు లక్షలు పోశారు కదా! చాకలోళ్ళు గుడ్డలుతుక్కోడానికున్నా నీళ్ళు నిలబడవు. నిల్వ నిలబడతాయి. పోసిన మట్టి కొట్టుకొని పోతోంటే దీన్ని గురించి పట్టించుకోరు. ఈ చెరువే వుంటే, ఆ గండికోట ప్రాజెక్టు కట్టివుంటే పోనీ ఆ తుంగభద్ర ఎగువకాలువ వచ్చివుంటే మనకిన్ని బాధలుండేవా? వాన దేవుడో అంటూ భజన్లు చేస్తారు కానీ అసలు సమస్యల్ని పట్టించుకోరు.' ఆవేశంగా పట్టాభి అన్నాడు. పట్టాభి విజ్ఞానియైన నిరుద్యోగి. ఉద్రేకి.

'అవునయ్యా నీ కేకలయితే బాగుండాయి. ఈ సంగతి ఎవర్నడగాల?' ఇతరులను వాదనలోకి దించడం కరణానికి చాలా ఇష్టం. వాదనలో తానెలాగా దొరకడు. కానీ ఇతర్ల పిలక తనకు దొరుకుంది. దొరికితే అవసరమైనప్పుడల్లా నాటకం ఆడించవచ్చు.

'ప్రభుత్వాన్ని' పట్టాభి తెంచినట్లు సమాధానమిచ్చినాడు.

'ప్రభుత్వమంటే యెవరూ? మన రెడ్డి గంగిరెడ్డి, మన ప్రెసిడెంటు సిద్దయ్యనాయుడు, గంగిరెడ్డి బావమరది చెరువు కంట్రాక్టరు. సిద్దయ్యనాయుని బంధువు ఇంజనీరు! నీళ్ళడగ్గలమా చెప్పు. అడిగి బ్రదగ్గలమా చెప్పు.' కరణం లౌక్యాన్నంతా ప్రదర్శించాడు.

'అడగలేకేం. మన ప్రభుత్వంలో మరో కర్మ మరిచిపోయావే!' గంభీరంగా పట్టాభి అన్నాడు.

'ఎవర్ని?' కుతూహలంగా ప్రశ్నించాడు కరణం. చర్చ పాకాన పడుతోంది. పట్టాభి అంతు తేల్చుంది. ఒక ఆట ఆడించవచ్చు అని మురిసిపోయినాడు కరణం.

'నిన్నే. ప్రభుత్వంలో వాళ్ళ ముఖ్య



## తలనొప్పా?
## అనాసిన్
నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటె అది బలీయమైనది మరియు సురక్షితమైనది.


'అనాసిన్ తల నొప్పులను చప్పున తగ్గిస్తుంది", అని గట్టిగా చెబుతున్నారు శ్రీ ఎస్. ఎన్. ఎస్. రావు ఒక కంపెనీ అధికారి. "నేను ఎల్లప్పుడూ నా చేతి పెట్టెలో ఒక బిళ్ళల పట్టీ ఉంచుకుంటాను".

**బలీయమైనది** ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువమంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుండి సత్వర నివారణ కలిగిస్తుంది.

**సురక్షితమైనది** ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చు ... మరియు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రదించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

## అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి



Regd User of TM: Geoffrey Manners & Co., Ltd.

అయితే చక్రవర్తి తెలివితేటలు నీలాంటి వాళ్ళకి కదా!' పట్టాభి చురక తగిలేసరికి కరణానికి కోపం వచ్చింది.

'పెద్దంతరం చిన్నంతరం లేదు పిల్లొచ్చి గుడ్డు వెక్కిరిస్తోంది. పిదపకాలం, పిదప బుద్ధులు'— కరణం అస్త్రసన్యాసం చేసినాడు.

ఈ రకమైన వాదనలు ఎక్కడికీ దారితీస్తా పాపయ్యకు అనుభవమే. వీటి వల్ల ప్రయోజనంలేదు.

'నాకు ఒంట్లో బాగాలేదు' అని పాపయ్య వీధిలోనికి వచ్చినాడు. ఒకటి రెండు చినుకులు పడుతూనే ఉన్నాయి. పట్టాభి మాటల్లో నిజం వుంది. రిగ్గుల సంగతి గొప్పగా చెప్పుకుంటున్నారు ఈనాడు. కాని మంచినీళ్ళ బావులే తవ్వుతారట. నిజంగానే ప్రభుత్వం వాళ్ళ శ్రద్ధవుంటే ఇన్ని అవస్థలుంటాయా? పట్టాభి అన్నట్లు వానలు భజనలవల్ల వస్తాయా! పూర్వం వచ్చేవి. భజనలవల్ల వాన వచ్చినా రాకపోయినా రాజకీయాలొస్తాయి ఊళ్ళో







ఫలితములను చూడండి. బట్టలను ఆఖరు సారి జాడించునపుడు కొంచెము టినోపాల్ వేయండి, అప్పుడు చూడండి. బట్టలు, ఎంత తెల్లగా, కళ్ళు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

ఎంతకయే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బాల్చీకి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.

® టినోపాల్ జె.ఆర్. గైగి ఎస్.ఎ. బాల్
స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగి లిమిటెడ్. పి.ఒ బాక్స్ 11050. బొంబాయి 20 బి.ఆర్.

Shilpi HFMA-12/70 Tel

తప్పక. దిగువవీధి భజనగుంపు దిగువవీధి భజనగుంపుల మధ్య. చెరువు నిలిచివుంటే బావుల్లో నీళ్ళుండేవి— వంకకడ్డంగా కట్టవల్సిన చెరువు కాబట్టి ఒక పెద్దవాన కురిసినా చెరువులో నీళ్ళు దండిగా ఉండేవి. చెరువు నిలిస్తేనా! అదెందుకు నిలుస్తుంది? తుంగభద్ర కాలవొస్తే తన భూమి అయిదెకరాలు పారుతుంది. అది వచ్చేదెప్పుడు! అందరూ దొంగలే. ఈ మనుషులు బాగుపడరు. ఈ ఊరు బాగుపడదు. ఈదేశం బాగుపడదు. అందరూ చస్తారు. అప్పుల్లో చస్తారు. పనికిమాలిన రాజకీయాల్లో చస్తారు. పాపయ్య మనసులో కసి. గుండెల్లో మంట.

పాపయ్య ఇంటికి చేరుకొని భార్యను ఆత్రంగా అడిగినాడు:

'పైన గవాసులు అవీ వేయించావా. గుమ్మరిస్తేనా పడ్తాయేమో. మిద్దె మీద పవ్వుదండి కదా.'

'ఆ ఈ వాన వచ్చిందా నచ్చిందా.' పాపయ్య భార్య వేదాంతం పలికింది.

ఏమైనా వానవస్తే ఆ ఇంట్లో వుండడం కష్టంది. ఈ సారి వానలు బాగా కురుస్తే, పంటలు బాగా పండితే మిద్దె మీదబిళ్ళ తిరిగి కప్పించాలి. దంతెలు పుచ్చిపోయినాయి. నాయన కొత్త మిద్దె కట్టాలనుకున్నాడు. కానీ కట్టకుండానే వెళ్ళిపోయినాడు. తాను కొత్తది కట్టకపోయినా పాతదైనా పదిలం చెయ్యాలి. వాళ ఈ మొండివాన కురిస్తే పెద్దవానే పడుతుంది. గుమ్మళ్ళు నడతామేమో, నడితే రాత్రంతా జాగరం తప్పదు.

'ముందు తొందరగా భోంచెయ్యి. గబ్బన వెకూడా అయిపోవచ్చింది. లెంకొంపో.' భార్య నడుక్కుంటూ చెంబుతో నీళ్ళిచ్చింది. చెంబందుకొని మసకబారుతున్న కిరసనాయిల దీపంవైపు చూస్తూ 'పెద్దోడెక్కడికి పోయినాడూ?' పాపయ్య ప్రశ్నించినాడు.

'నీవెంతకూ రాకపోయేతలికి నీకోసం తోటదగ్గర కొచ్చినాడే. ఎదురుపల్లేదా. అంత పొద్దుపోయిందాకా ఆ తోటదగ్గర ఉండకపోతే కారిపోయిందా?' పాపయ్య భార్యకు జీవితం విసుగిచ్చింది తప్ప — ఇంకేమీ ఇవ్వలేదు.

పెద్దకొడుక్కు తనమీద తెగని ప్రేమ. కొడుకులంతా అట్టాంటివాళ్ళే. ఇప్పుడీ న్నీ తనకోసం తోటదగ్గర కెళ్ళినాడు.

# వానకురిస్తే

'వాడు వాన్లో చిక్కుకుంటాడేమో' పాపయ్య అన్నాడు. 'నీకీమధ్యన వానపిచ్చి పట్టింది.' పాపయ్య భార్య నడుస్తూ అంది.

పాపయ్య భోజనం ముగించి ఇంట్లోంచి బయటికి వచ్చి ఆకాశంవైపు చూచినాడు. చుక్కల్లేవు. మోడమట్టానే ఉంది. ఒకటి రెండు చినుకులు రాల్తానే ఉన్నాయి. పెద్దవాన రానందుకు పాపయ్య విసుక్కున్నాడు. వాన మళ్ళీ ఏమైనా ఎగదం తుందా! వస్తున్నా వస్తున్నా అని తెగ ఊరిస్తుంది. ఎగదంతుంది. లేదు ఈరోజు తప్పకుండా పెద్దవాన వస్తుంది. పంచాంగంలో ఉంది. రేడియోలో చెప్పినారు. తన మనసు చెప్తుంది.

నిద్రవస్తుంది. ఇంట్లోకి వెళ్ళి మంచం మీద పడుకున్నాడు. ఉబ్బరంగా ఉంది. తెగ ఉబ్బరంగా ఉంది. గాలేదు. వానొస్తే తర్వాత చూసుకోవచ్చు. పాపయ్య మంచం బయట వేసుకొని పడుకున్నాడు. పగలంతా తోటకాడపని ఆలోచనలు. ఆశలు నిరాశలు. అలసిపోయిన పాపయ్యకు వెంటనే నిద్ర కమ్మింది. నిద్రలో పాపయ్యకు ఒక కల వచ్చింది: పెద్దవాన పడుతోంది. చెరువు నిండింది. బావిలో నీళ్ళు. పొదుల్లో నీళ్ళు ఇంట్లో నీళ్ళు, వీధిలో నీళ్ళు, తనమీద నీళ్ళు. ఎక్కడచూచినా నీళ్ళు. తాను రాసిచ్చిన బాండు కాగితాలన్నీ నీళ్ళల్లో కొట్టుకొని పోతున్నాయి. ఎర్రటి మిరప్పండ్లు, బాగా ఊరిన సెనక్కాయలు, చీనీపండ్ల లారీలు, రూపాయలు—అన్నీ రూపాయలే. రూపాయల్ని తను వెదజల్లుతున్నాడు. అంగడి రామిరెడ్డి అబగా ఏరుకుంటున్నాడు. కానీ వాడు నీళ్ళల్లో కొట్టుకొనిపోయి చెరువులో మునిగిపోతున్నాడు. మునిగిపోతున్నాడు, పోతున్నాడు. ఉన్నట్టుండి ఉరిమిన ఉరుముకు కల చెదిరింది. మంచంలోంచి దిగ్గున భయంతో లేచిన పాపయ్యకు గుండె వేగంగా వేగంగా కొట్టుకొంది. ఆర్తనాదంచేసి పాపయ్య మంచంలోనే కూలిపోయినాడు. ఆకాశంలోంచి ఆ రాత్రి వానపల్లేదు. ఇంట్లో వాళ్ళ కళ్ళల్లోంచి పడింది. ఇంట్లోవాళ్ళ గుండెలు చెరువులైనాయి. ఉదయం ఊళ్ళోవాళ్ళంతా పరామర్శించడానికి వచ్చినారు. పాపయ్య పెద్దకొడుకు మల్లయ్యను పక్కకు పిలిచి సుంద్రరెడ్డి అన్నాడు:

'ఇగడు విచారించి లాభమేముంది? జరిగేవని చూడాలి. పాపయ్యమామ బతికి నన్నాళ్ళూ బయటపడకుండా బతికినాడు. కొంత అప్పులబాధేదో ఉన్నట్లుంది. నాతో అనేవాడు. ఎప్పుడన్నా. మీ నాయన లోతు మనిషి. నీకేమైనా చెప్పినాడా?' పాపయ్య తనక్కూడా బాకీ ఉండే సంగతి సుంద్రరెడ్డి చెప్పకుండా జరిగేవని చూడమని మల్లయ్యకు చెప్పినాడు. మల్లయ్య దుఃఖాన్ని దిగమింగు కొంటూ అన్నాడు: 'నేనెప్పుడూ నాయన ఏంచేసినా ఒక్కమాట అడగలేదు. అప్పు లున్నాయని తెలుసు. ఎంతుండాయో తెలీదు. ఎన్ని బాకీలున్నా తప్పకుండా తీరుస్తాను మామా తీరుస్తాను. మా వంశం సంగతి నీకు తెలీదా? గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఒకరికి బాకీలు ఎగ్గొట్టేయం.'

అంగడి రామిరెడ్డి భుజం మీద చేయివేసి మల్లయ్యతో నెమ్మదిగా అన్నాడు:

'చూడు మల్లయ్యా! ఈమధ్యన మీ నాయన నాదగ్గర చేసిన బాకీని గూర్చి దిగులు పెట్టుకోవద్దు. తొందరేం లేదులే. నిదానంగా చూసుకోవచ్చు. దినం అయ్యాక అంతగా అయితే రాతకోతలూ అవీ వుంటే చూసుకోవచ్చు.' రామిరెడ్డి కూడా మంచోడే. ఇటూంటి వాళ్ళు ఉండబట్టే తన ఇంటి గౌరవం నిలిచింది. మల్లయ్య కళ్ళు కృతజ్ఞతతో మెరిసినాయి. రామిరెడ్డి ఆత్రగాడు కాదు. గాలానికి బాగా చిక్కిన తర్వాత చేపను బయట వేస్తాడు. ఆ చేప బాగా దొరుకుతుంది. రామిరెడ్డి మనసులో అంకెలు దొర్లుతున్నాయి.

దినాలు ముగిసినాయి. మల్లయ్యకు ఇంటి విషయాలన్నీ నెమ్మదిగా పడుతున్నాయి. తండ్రి మరణానికి ముందు మల్లయ్య పొలంపనులను గూర్చి మాత్రమే ఆలోచించేవాడు — తండ్రిదే పెత్తనం కాబట్టి. ఇప్పుడు పొలంపనులు, ఇంటి బాధ్యతలు, బాకీలు.

నెలరోజుల తర్వాత మల్లయ్య ఒకరోజు తోటదగ్గరకు వెళ్ళినపుడు బావిగట్టున నిలబడి అనుకున్నాడు: నాయన పోయాక ఒకవాన వచ్చింది. ఇంకొక మంచివాన కురిస్తే — మిరపచెట్లకు కాయ బాగా పడుతుంది. ధరలున్నాయి. పెరిగాయి [illegible]

బాగా సాగుతుంది. ధరలు పెరుగుతున్నాయి. నిమ్మచెట్లకు పూత వస్తుంది. రెండు యేడు లారీలు కాస్తాయి. బావిలో నీళ్ళు సరి పోతా... అన్నీ కుదిర్తే ఏముంది! ...కీలు సమూరుగా తీర్చవచ్చు. బాకీలెంతబాధ; బాకీలు తీర్చాలి. బావిలోకి చూస్తూ, ఆకాశంవైపు చూస్తూ, ఆమధ్య వచ్చిన ఒకవానతో బ్రతకలేక చావలేక అవస్థ పడుతున్న మిరపచెట్లను చూస్తూ, నీరెత్తని నిమ్మచెట్లను చూస్తూ ఆమె కొర్నాడు: ఒక్కవాన కురుస్తే, వాన కురుస్తే... ●


## విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబముయొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము

# వారికి తగినన్ని లభిస్తున్నాయా?




విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును. అలసట, బలుపు, ఆకలిలేకపోవడము, నిరుత్సాహము, చర్మము మరియు పళ్ల బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి అయినా విటమిను మరియు ఖనిజములను గురించి అశ్రద్ధ చేయబడుతుంది ఎంతో జాగ్రత్తగా ఆలోచించి తయారుచేసిన ఆహారములో కూడ. సమృద్ధియైన ఆహారము సరియైన ఆహారము అవటకు వీలులేదు. ఎన్నో రకముల ఆహారములలో కూడ విటమిన్లు మరియు ఖనిజములు లోపించవచ్చును. కనుక, మీ కుటుంబమునకు ఎంతో అవసరమైన విటమిన్లు మరియు ఖనిజములు తగు పరిమాణములలో లభిస్తున్నాయని ఎలా నిశ్చయము చేసుకోగలరు?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా యీ అవసరమైన పోషక పదార్థములు వారికి కావలసిన పరిమాణములలో లభించుటకు, వారికి విమ్‌గ్రాన్—స్క్విబ్ వారివివిధ విటమిన్లుమరియు ఖనిజములుగల బిళ్ళ యివ్వండి. రోజూ ఒక బిళ్ల చాలును. ఈ ఆరోగ్య సూత్రమును నేడే ఎందుకు అలవాటుచేసుకోకూడదు?

విమ్‌గ్రాన్‌లో పదకొండు ముఖ్యమైన విటమిన్లు మరియు ఎనిమిది ఖనిజములు ఉన్నాయి. పుష్కలమైన పరిమాణములో. ఇనుము ఎఱ్ఱ రక్త కణములను పెంపొందిస్తుంది మరియు శక్తిని తిరిగి కలిగించుటలో సహకరించును. కేల్షియమ్ ఎముకలను మరియు పళ్లను బలిష్ఠముగా ఉంచుతుంది. విటమిను సి బలుపు రాకుండా అడ్డుతుంది. విటమిను ఎ దృష్టిని బాగుగా మరియు చర్మమును ఆరోగ్యవంతముగా ఉంచుతుంది. విటమిను బి-12 ఆకలిని అధికము చేస్తుంది మరియు సహాయశక్తిని కలిగిస్తుంది— ఇంకా, మీ కుటుంబముయొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరమైన యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి.

# విమ్‌గ్రాన్

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు

**11 విటమిన్లు మరియు 8 ఖనిజములు కలది.**

**ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది.**

SQUIBB® SARABHAI CHEMICALS

Shilpi-HPMA-25A/71 Tel.